# పల్లెలు

## కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్ సెప్టెంబరు కార్యక్రమం—

12, 16 తేదులలో మధ్యాహ్నం నుండి కోవూరు బమా బంది; 17 ఉదయం నెల్లూరు గ్రామాధికార్ల అప్పీళ్ళు, మధ్యాహ్నం నుండి కోవూరు జమాబంది; 18 ఉదయం నెల్లూరులో గ్రామాధికార్ల అప్పీళ్లు, మధ్యాహ్నంనుండి కోవూరు జమాబంది; 19 ఉ. 8 గంటలకు వవ్వేరు చెరువు తనిఖీ, మధ్యాహ్నంనుండి కోవూరు; 20 మధ్యాహ్నంనుండి కోవూరు; 22 ఆత్మకూరు; 23 ఉదయం పెంచలవాగు చెరువు, మధ్యాహ్నం ఉదయగిరితాలూకా లోని శైరవరం చెరువు తనిఖీ; 24 రాపూరు; 25 పొదలకూరునమితి చూచు కొని నెల్లూరు; 26 ఉదయగిరి, సాయంత్రం నెల్లూరు, 27 నెల్లూరులో ఇరిగేషన్ డెవలప్‌మెంటు, జిల్లా డెవలప్‌మెంటుబోర్డు మీటింగులు; 29, 30— నెల్లూరులో ఆర్. టి. ఎ. మీటింగులు.

## కోవూరు నవరణ

గతవారం తి. వ. హైస్కూలు టీచరు ఒక విద్యార్థి వద్దు రాంగొట్టాడనేవార్త చదివారు. అది కొంత అపోహలకు దారి తీసింది. ఆ సంఘటన స్కూలులో జరగ లేదు, స్కూలు ఆవరణలోకూడా జరగ

తరువాత 7 వ పేజీలో

## జూ. కాలేజీలు

( 5 వ పేజీ తరువాయి )

నంజీవరెడ్డి చేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి, స్వతంత్ర పార్టీయుడైన ఎం. ఎల్. సి. శ్రీ దిలి కొండయ్యచౌదరి సమేతంగా గంట ఆలస్యంగా నేదుగావద్ది రామసుబ్బారెడ్డి ఇంటిముందు వాలాడు. ఆ ఆలస్యం నాది కాదు, దారిలో ఉండపోతగా కురిసిన వర్షానిది అన్నాడు శ్రీ నంజీవరెడ్డి. రామ సుబ్బారెడ్డిగారి ప్రథమ స్వాగతనమస్కారా లనంతరం రోడ్డులోకి వచ్చేసరికి నెల్లూరు సింహాద్రిగారి పూలరథం తయారుగావుంది. బాణసంచావేడుకలు కళ్ళు మిరుమిట్లు గొల్పుతున్నాయి. చిలకలూరిపేట బొమ్మర సానులకు— వారి సగ్నశృంగార భంగిమల ప్రదర్శనం కలకోలుగా వుండింది. ఎంత జోరంటే, అందరిదృష్టి వారిమీదనేకాని, మంత్రిగారి రాకను గమనించినవారే వున్నట్టులేదు! నంజీవరెడ్డి పూలరథం ఎక్కడు కాబోలు ననుకున్నాను. దివ్వు క్కున ఎక్కికూర్చున్నాడు. ఆయనేకాదు, ప్రక్కన చంద్రశేఖరరెడ్డి కూడా. ఉన్నంత వరకు చదివడం బంటుగదా అది! దివి కొండయ్యగారుకూడా ఈ పెండ్లిపల్లకి ఎక్కినట్లే! బాణాసంచాలు, బ్యాండు వాద్యాలతో పల్లకిం ముందుకు సాగుతుండ్రి మాపాటికి మేము సభాస్థలికి చేరాము.

తి. వ. హైస్కూలు ఆవరణలో ఏర్పాటైంది సభ. ఆడంబరంగానే ఏర్పాట్లు చేశారు. అయితే వర్షాటంకం. సన్నజల్లు పడుతూనేవుండింది. కనిగిరి టవున్ జనాభా 15 వేలు; కాని సభకు నాలగైదు వేలమంది వచ్చినట్లున్నారు. అంతమంది రావడం కాదు విశేషం; ఆ వానలో తడ్సు తడుస్తూ కదలకుండా కూర్చోవడం మెచ్చుకోదగిన విషయమే. శ్రీ నంజీవ రెడ్డి ఆ ప్రాంగణంలోనే 'జూనియర్ కాలేజి' అని బోర్డు తగిలించివున్న ఒక సిమెంటురేకుల షెడ్డులో లాంఛనంగా శాస్త్రోక్తంగా కాలేజి ప్రారంభోత్సవం జరిపి వేదిక ఎక్కారు. ఒక దళ కుర్చీల్లో ముఖ్యులందరూ ఆసీను

ఎయ్యారు. మరో శాసనసభ్యుడెవరైనా అయితే అందరికంటేముందు మంత్రిగారి ప్రక్కకుర్చీ రిజర్వ్ చేసికొనివుండేవాడు! శ్రీ పులి వెంకటరెడ్డి నాయకత్వ కాదు. కార్య కర్తనేనం చాటుకున్నారు—సభ జరిగినంత సేపు గల్పానే వుండినాడు.

పంచాయితీ అధ్యక్షుడు శ్రీ దివి. కొండయ్య స్వాగతం చెప్పారు. శ్రీయుతులు పులి వెంకటరెడ్డి, వెంకయ్యనాయుడు గారలు కనిగిరి సమస్యలను వివరించింది, నంజీవరెడ్డిగారి సహాయాన్ని కోరారు. ముఖ్యంగా మంచినీటివసతి, విద్యుచ్ఛక్తి విషయం ప్రత్యేకంగా చెప్పారు. మాట్లాడిన వారందరూ నంజీవరెడ్డి హస్తాలను 'సువర్ణం' చేశారు. అంటే నంజీవరెడ్డి గారి సువర్ణ హస్తాలతో కాలేజీ ప్రారం భించడం.... అంటూ అభివర్ణించారన్న మాట. వైశన్యపూరితమైన హస్తాలకు ఆ ద ర్శాన్ని ఆపాదించడం ఆ విలేకరికేమీ రుచించలేదు!

కనిగిరివాళ్ళ తర్వాత చేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి మాట్లాడారు. ఆనారో గ్యంతో అసలు మాట్లాడనన్నారు కాని, మామూలుగానే ఉపన్యాసపు జల్లు కురిపించారు. కనిగిరితాలూకాలో స్వర్గీయ శ్రీ సుబ్బారెడ్డిగారిచేతితో పునాదిరాళ్లు వేయించిన పనులు పూర్తికావాలని, తి. వ. కూడా అందుకు దోహదమిస్తుందని చెప్పారు.


నంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, ప్రభుత్వంవల్ల కనిగిరి పట్టణానికి ఏమీ జరక్కపోయినా, 80 వేల రూపాయల విరాళం చెల్లించి జూనియర్ కాలేజి సంపా దించుకున్నందుకు కనిగిరి వాసులను అభి నందించారు. కనిగిరి, పొదిలి, దర్శి, ఉదయగిరితాలూకాలకు కేంద్రం కాబట్టి, కనిగిరి సీనియర్ కాలేజి అయ్యేదాకా కృషి చేయాలని సూచించారు. శ్రీ పులి వెంకటరెడ్డిగారిగుర్చి మాట్లాడుతూ వెంకటరెడ్డి మంచివాడని, సామ్యుడని, శాసన సభ్యులలో వుత్తముడని; ఒంగోలు జిల్లా వచ్చినప్పుడు ప్రముఖపాత్ర వహించబోతా డని, తాలూకాకు మరింత ఎక్కువగా పాటుపడబోతాడని సుదివారు. నంజీవరెడ్డి కొత్తజిల్లా ప్రస్తావన తెచ్చారు. కొత్తజిల్లా డిసెంబరులో అవతరించగలదంటూ; ఆ జిల్లాకు కేంద్రం ఏదైనా కానీయండి— నాగార్జునసాగర్ ప్రాజెక్టు కిందికి, వేమాపాడు వద్దకు తేకుండా వేసుకో దానికి ఈ జిల్లా అవసరమన్నారు. దీనికి నాగార్జునజిల్లా అనే పేరు పెట్టుకున్నా పెట్టుకోవచ్చునన్నారు.

జిల్లాలో అక్టోబరు నవంబరు నెల్లో దొరతిపోటు పెట్టుటకు ప్రయత్నం చేయ గలనని నంజీవరెడ్డిగారు చెప్పారు. వందన సమర్పణంతో కార్యక్రమం ముగిసింది. సభ సమాప్తమయ్యేసరికి వేదికమీద వారందరూ శీస్నానం చేసినట్లయింది!

రాత్రి కూమితనలాల్యాంకు భవనంలో మంచి కాకాపోరవిందు జరిగింది. చేర్మెన్ గారు హృతం మూలం చిట్లిస్తుండినాడు!

——

—మా. వి




# సోనా ఎరువు (25%N)ను చాలా పంటలకు వాడవచ్చునని ఎప్పుడైనా అనుకున్నారా

## ఎందుకంటే సోనా ఒక్కటే నత్రజనిని ఇచ్చి మొక్క త్వరగా మొలిచి, తీరుగా ఎదిగేలా అంటే రెండువిధాల తోడ్పడుతుంది.

నత్రజని మొక్కలకు అతి ముఖ్యమైన ఆహారము. సోనాలో నత్రజని అధనంగావుంది—(25%N)—అందువల్లే తక్కువ వాడినాసరే మొక్క త్వరగా మొలిచి, తీరుగా, ఏపుగా ఎదుగుతుంది. సోనాను అన్ని పంటలకు అనగా: వరి, చెరకు, గోధుమ, ప్రత్తి, చెట్టధాన్యాలు, కాయధాన్యాలు బంగాళాదుంప, మొక్కజొన్న, పొగాకు, కాయగూరలు, కాఫీ మొ॥ వాటికి వాడవచ్చును. సోనా అన్నిరకాల భూములకు మంచిదే. చవిటి భూములకు శ్రేష్ఠమైంది. ఏమంటే కాల్షియం చవిటిపోరను విరిచి, భూమిని ఎక్కువ సారవంతం చేస్తుంది. సోనాలో తేమ బాగా నిల్వ వుంటుంది గనుక మెట్ట భూములకు అద్భుతంగా పనిచేసుంది.

సోనాలో నత్రజని హెచ్చుగావుంది గనుక తక్కువ ఎరువు కొనుక్కుంటే చాలు. రవాణాకు, నిల్వ చేయుటకు ఖర్చు తక్కువ అవుతుంది. అందుకే మిగతా వాటికంటే సోనా ఎరువు మీకు లాభసాటి. సోనా నిరపాయమైంది.

సోనాను నిల్వ చేయుటకు, రవాణాకు ప్రత్యేక ఏర్పాట్లు అక్కరలేదు అది నిరపాయమైంది

ఉచితం ఈ కూపన్‌ను పూర్తిచేసి యీ ఎడ్రసుకు పంపి సోనా వివరాలను ఉచితంగా పొందండి. బాక్సు నెం॥ 684 కలకత్తా-1

పేరు ____________________

____________________

చిరునామా ____________________

____________________

ZR-2

## సోనా-పైర్లు ఏపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు.

HSL-24/69 TEA

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170. Thipparajuvari Street, Nellore, (A. P.)